# STEP UP OF PAY-ఆర్‌పిఎస్ - 2010

స్టెప్‌అప్, ప్రీపోన్‌మెంట్ ఆఫ్ ఇంక్రిమెంట్

## నియమనిబంధనలు :

9వ వేతన సవరణ సంఘం చేసిన సానుకూలమైన సిఫారసులలో ముఖ్యమైనది స్టెప్‌అప్, ప్రీపోన్‌మెంట్ ఆఫ్ ఇంక్రిమెంటు సౌకర్యాలను పునరుద్ధరించటం. ఆర్‌పిఎస్93కి ముందు ఇవి అమలులో ఉన్నాయి. 31.07.93 నుండి (93,98,2005 పీఆర్‌సీలలో) వీటి అమలును నిలిపి వేశారు. ఆ కారణంగా ఏర్పడిన వేతన వ్యత్యాసాల వల్ల పలువురు సీనియర్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నష్టం జరిగింది. ఈ నష్టాలను 9వ వేతన సవరణ కమీషన్ దృష్టికి తీసుకువచ్చి, స్టెప్‌అప్, ప్రీపోన్‌మెంటు సౌకర్యాలను పునరుద్ధరించాలని యుటియఫ్ చేసిన వాదనను అంగీకరించిన పీఆర్‌సీ ఆసౌకర్యాలను పునరుద్ధరించింది.అంతే కాకుండా గత పీఆర్‌సీలలో ఏర్పడిన అసమానతలను సవరించిన అనంతరమే 2010 వేతన స్థిరీకరణ నిర్వహించాలని సిఫారసు చేసింది. 17 ఏళ్ళ అనంతరం పునరుజ్జీవం పొందిన స్టెప్‌అప్, ప్రీపోన్‌మెంటు ఆఫ్ ఇంక్రిమెంట్ గురించి తెలుసుకుందాము....

## స్టెప్ అప్:

సీనియర్ ఉపాధ్యాయులు తన కంటే జూనియర్ అయిన ఉపాధ్యాయుని కంటే తక్కువ వేతనము పొందుతుంటే అట్టి వ్యత్యాసమును ఎఫ్‌ఆర్ 27 ప్రకారం సవరించబడుటను స్టెప్‌అప్ అంటారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌లో 10-15 సంవత్సరాల స్కేళ్ళ అమలు వలన వచ్చిన వ్యత్యాసమును సవరించుటకు ప్రభుత్వం జి.ఓ.ఎంఎస్.నం. 297 ఆర్థిక & ప్రణాళిక, తేది. 25.10.1983 ద్వారా స్టెప్‌అప్ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఎఎఎస్‌లో 10/15/22 సం||ల స్కేళ్ళ అమలు, పదోన్నతి సందర్భములో ఎఫ్‌ఆర్ 22(బి) అమలు తదితర కారణాలవలన వచ్చిన వ్యత్యాసమును సవరించుటకు ప్రభుత్వం జి.ఓ.ఎంఎస్.నం. 75 ఆర్థిక & ప్రణాళికా శాఖ, తేది. 22.02.94 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. పై రెండు ఉత్తర్వులను ఉపాధ్యాయులకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నం. 475 విద్య, తేది. 02.11.98 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.

పై ఉత్తర్వులు 93 పీఆర్‌సీ స్కేళ్ళ అమలుకు ముందు వరకు అనగా 31.07.93 వరకు మాత్రమే పరిమితం చేయబడ్డాయి. తదుపరి 93,99 పీఆర్‌సీల్లో ఎఎ స్కీము స్కేళ్ళు పొందినవారికి ఎఫ్‌ఆర్ 22బి ప్రయోజనం నిరాకరించబడి ఆర్‌పిఎస్ 2005లో పునరుద్ధరించ బడింది. ఆ కారణంగా ఏర్పడిన వేతన వ్యత్యాసాలను సవరించటానికి వీల్లేదని ప్రభుత్వం మెమో నం. 2620-ఎ/65/ఎఫ్‌ఆర్-11/07, తేదీ. 20.02.2007 ద్వారా ఆదేశించింది. అందువలన అనేకమంది సీనియర్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ జూనియర్లకంటే తక్కువ

వేతనం పొందుతున్నారు. అటువంటి వారందరికీ ఇప్పుడు ప్రయోజనం కలుగుతుంది. పైన పేర్కొన్న ప్రభుత్వ ఉత్తర్వులలో స్టెప్అప్ ఉత్తర్వులు అమలు చేయుటకు ప్రభుత్వం కొన్ని నిబంధనలను నిర్దేశించింది. ఈ నిబంధనల పరిధిలోనే స్టెప్అప్ అమలు చేయబడుతుంది.

## నిబంధనలు :

1. సీనియర్, జూనియర్ ఉపాధ్యాయుని నియామకం ఒకే యూనిట్‌లో జరిగి ఉండాలి. అనగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్‌లలో పని చేసే వారికి అదే యూనిట్‌లో పని చేసే వారితో పోల్చుకోవాలి.
2. సీనియర్, జూనియర్‌లు ఒకే పే స్కేలు కలిగి ఉండాలి.
3. సీనియర్, జూనియర్‌లు ఇద్దరూ ఒకే పే స్కేలు, ఒకే సబ్జెక్టు మరియు ఒకే ప్రమోషన్ ఛానల్ కలిగిన కేటగిరీలోనికి పదోన్నతి పొంది ఉండాలి.
4. పదోన్నతి పొందుటకు ముందు క్రింది కేడరు పోస్టులో జూనియర్ యొక్క వేతనం సీనియర్ వేతనముకంటే తక్కువగా గాని లేక సమానముగా గాని ఉండాలి.
5. ఎఫ్ఆర్ 27 ప్రకారము సీనియర్ వేతనమును జూనియర్ వేతనముతో సమానము (స్టెప్అప్) చేసిన తదుపరి సీనియర్ ఉపాధ్యాయునికి వార్షిక ఇంక్రిమెంట్ స్టెప్అప్ జరిగిన తేదీనుండి ఒక సంవత్సరమునకు మంజూరు చేయబడుతుంది. ఒక వేళ జూనియర్ వేతనము ఎఫ్ఆర్ 31(2) ప్రకారం ఇంక్రిమెంటు తేదీకి రీ ఫిక్స్ చేయబడియుంటే సీనియర్ వేతనము కూడా అదే విధంగా సదరు తేదీకి జూనియర్‌తో సమానంగా స్టెప్అప్ చేయబడును.
6. సీనియర్ పదోన్నతి పొందిన తదుపరి జూనియర్ దిగువ క్యాడరులోనే 8/16/24 సం||ల స్కేలులో వేతన నిర్ణయం పొంది తదుపరి పదోన్నతి పొందిన సందర్భములో జూనియర్ వేతనముతో సీనియర్ వేతనం స్టెప్అప్ చేయబడును.
7. సీనియర్ పదోన్నతి పొందినప్పుడు ఎఫ్ఆర్ 22(ఎ)(1) ప్రకారం వేతన నిర్ణయం జరిగి, జూనియర్ పదోన్నతి పొందినప్పుడు ఎఫ్ఆర్ 22బి ప్రకారం వేతన నిర్ణయం జరిగిన సందర్భములో వీరి వేతనంలో కలిగే అసమానతను స్టెప్అప్‌తో సరి చేస్తారు.
8. సీనియర్ వేతనముకంటే జూనియర్ వేతనము (ఎ) అదనపు అర్హతలకు మంజూరు చేయబడిన అదనపు ఇంక్రిమెంట్ల వల్ల కానీ (బి) కుటుంబ నియంత్రణ అమలుకు జారీ చేయబడిన వ్యక్తి గత వేతనము వలన గాని (సి) జూనియర్‌కు మంజూరు చేయబడిన ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు వలనగాని పెరిగినట్లైతే, వీరి వేతనములో వచ్చిన వ్యత్యాసమును ఈ ఉత్తర్వుల ప్రకారం స్టెప్అప్ చేయు అవకాశము లేదు.
9. పీఆర్సీ 2010 సిఫారసు మేరకు పీఆర్సీ అమలు తేది. 01.07.2008 నాటికి పై నిబంధనల మేరకు జూనియర్ ఉపాధ్యాయుని కంటే సీనియర్ ఉపాధ్యాయుడు తక్కువ వేతనం పొందుతుంటే ఆ తేడాను సవరించిన తదుపరి ఆర్‌పిఎస్ 2010 స్కేళ్ళలో వేతన నిర్ణయం చేయబడుతుంది.

ఉదాహరణ : 89 డిఎస్సిలో 17.07.89న 1010-1800/1010 వేతనంతో నియామకమైన ఏ,బి అనే ఇరువురు ఎస్జిటిలలో సెలక్షన్ లిస్ట్ ప్రకారం సీనియర్ అయిన (ఎ) అనే ఉపాధ్యాయుడు ప్రథమ నియామకం తేదీకే, బిఎస్సీ, బిఇడి (మాథ్స్) అర్హతలు కలిగి, ఎఎ స్కీములో 8 సం||ల స్కేలు తీసుకున్న అనంతరం 12.09.98న ఎస్ఏ (మాథ్స్) ప్రమోషన్ పొందినందున ఎఫ్ఆర్ 22 (బి)(రి) ప్రకారం వేతనం స్థిరీకరణ జరిగింది. (బి) అనే ఉపాధ్యాయుడు ఇంటర్, టిటిసి అర్హతలతో ఉద్యోగంలో చేరి తరువాత కాలంలో బిఎస్సీ, బిఇడి అర్హతలు సంపాదించి, 8/16 సం||ల స్కేళ్ళు తీసుకున్న అనంతరం 1.03.2006న స్కూల్ అసిస్టెంట్ మాథ్స్గా ప్రమోషన్ పొందాడు. అతని వేతనం ఎఫ్ఆర్ 22 బి ప్రకారం స్థిరీకరించ బడింది. ఆ కారణంగా (బి) అనే ఉపాధ్యాయుడు (ఎ) కంటే 1 లేదా 2 ఇంక్రిమెంట్లు అదనంగా వేతనం పొందే అవకాశం ఉంది. అటువంటి సందర్భంలో (ఎ) వేతనాన్ని (బి)కి ప్రమోషన్ పోస్టులో వేతన స్థిరీకరణ జరిగిన (1.03.06 / 01.07.06) తేదీ నాడు స్టెప్అప్ ద్వారా సమానం చేస్తారు. ఆ తదుపరి ఒక సంవత్సరం తర్వాత వార్షిక ఇంక్రిమెంటు ఇస్తారు. అటు పిమ్మట 01.07.08 నాటి వేతనం ఆధారంగా ఆర్పిఎస్ 2010లో వేతన స్థిరీకరణ జరుగుతుంది.

## ప్రీపోన్మెంట్ ఆఫ్ ఇంక్రిమెంట్ :

1993 ఆర్పిఎస్ స్కేళ్ళు అమలువరకు ప్రతి వేతన సవరణ ఉత్తర్వులలో సీనియర్ ఉద్యోగులు/ఉపాధ్యాయులకు వార్షిక వేతనాభివృద్ధి తేదీని జూనియర్తో సమానంగా ముందుగా పొందుటకు ప్రీపోన్మెంటు సదుపాయం కల్పించబడింది. తదుపరి 1999, 2005 ఆర్పిఎస్ ఉత్తర్వులలో ఇట్టి సిఫారసులు లేని కారణంగా రివైజ్డ్ పే స్కేల్లో వేతన నిర్ణయం కారణంగా జూనియర్ల కంటే సీనియర్లు ఆలస్యంగా ఇంక్రిమెంటు పొందటం జరుగుతున్నది.

పిఆర్సి 2010 సిఫారసులలో ఈ అసంబద్ధతను తొలగిస్తూ ప్రీపోన్మెంట్ సౌకర్యం వర్తింప చేయబడింది. దీని అమలు వలన ఒకే కేడర్లో పని చేస్తూ సీనియర్, జూనియర్ ఉపాధ్యాయులకు తేది. 1.7.08 నాటికి ఒకే స్టేజిలో వేతన నిర్ణయం జరిగి తదుపరి జూనియర్ వార్షిక యింక్రిమెంటు తేది సీనియర్ వార్షిక యింక్రిమెంట్ తేది కంటే ముందుగా ఉన్నట్లయితే జూనియర్ యింక్రిమెంట్ తేది నాటికే సీనియర్కు కూడా యింక్రిమెంటు మంజూరు చేయబడుతుంది.

ఉదా:జూనియర్: 2002 డిఎస్సి ద్వారా నియామకం పొందిన ఒక ఎస్జిటి అక్టోబర్ 2004లో రెగ్యులర్ స్కేలు వేతనం రూ. 5470/- పొందినాడు. ఆర్పిఎస్ 2010లో అతని వేతనం రూ. 10900/-లుగా నిర్ణయించబడుతుంది. తదుపరి ఇంక్రిమెంట్ తేది. 1.10.08 నాటికి వేతనం రు. 11200/-లుగా వృద్ధి చేయబడుతుంది.

సీనియర్:2001 డిఎస్సి ద్వారా నియామకం పొందిన ఒక ఎస్జిటి జనవరి 2002న సర్వీసులో చేరి జనవరి 2004లో వేతనం రూ. 5470/-గా నిర్ణయించ బడుతుంది. వీరికి ఆర్పిఎస్ 2010లో తేది. 01.07.08నాడు

వేతనం రూ. 10900/-లుగాను, తదుపరి ఇంక్రిమెంట్ తేదీ జనవరి 2009న రూ. 11200/-గాను నిర్ణయించ బడుతుంది.

పై ఉదాహరణలో సీనియర్ అయిన ఉపాధ్యాయుడు, జూనియర్ ఉపాధ్యాయుని కంటే 3 నెలలు ఆలస్యంగా ఇంక్రిమెంట్ పొందుతున్నాడు. ప్రస్తుత ప్రీపోన్‌మెంట్ ఉత్తర్వుల మేరకు సీనియర్ ఉపాధ్యాయుని ఇంక్రిమెంట్ తేదీ జనవరి నుండి జూనియర్ ఉపాధ్యాయుని ఇంక్రిమెంట్ తేది అక్టోబర్‌కి ప్రీపోన్ చేయబడుతుంది.

For all Latest Information and GOs always prefer to visit-www.apteachers.in

## EXTRACT OF GO.93 DATED 03/04/2010 ON STEP UP

Para-3 States that

3. Government accepted the above recommendations and accordingly hereby order that:

(a) The existing system of awarding Automatic Advancement Scheme scales on completion of Eight (8) / Sixteen (16) and Twenty four (24) years shall be continued.

(b) These orders shall apply to all those who are drawing pay in Grade - I to Grade – XXV i.e., upto and inclusive of the Revised Pay Scales of Rs.25,600 –Rs.50,560 as indicated in Schedule – I of the Government Order twentieth read above.

(c ) The benefit of pay fixation under F.R.22-B shall continue to be allowed on promotion even if the employee had derived the benefit under Special Grade Scale / Special Promotion Post Scale-I. If this results in the senior drawing less pay than that of junior, the pay of the senior should be stepped up with effect from the date of promotion of the junior, to a figure equal to the pay as fixed for the junior in the higher post to which he / she is promoted on or after **01-07-2008 subject to the following conditions:**

- (i) both the Senior and Junior should have been drawing pay in an identical scale;
- (ii) both the Senior and Junior should be in service as on 01-07-2008 and junior should have been promoted on or after 01-07-2008. In other words the anomaly should have arisen on or after 1-7-2008
- (iii) the senior as well as the junior should be promoted to the same category of post carrying the same scale of pay under the same mode of recruitment and from the same unit of appointment in the lower category.
- (iv) the pay of the junior in the lower category should have been less than or equal to that of the senior in the lower category prior to promotion of the senior to the higher post.
- (v) the anomaly should be directly as a result in the case of Junior, who is promoted to a higher post after getting the benefit of Automatic Advancement Scheme and got more pay than his senior in the same category, who got promotion to the higher post without getting the benefit of Automatic Advancement Scheme.
- (vi) the pay of the senior should have been fixed under F.R. 22(a)(i) read with F.R. 31(2) on promotion from Automatic Advancement Scales in the feeder category, whereas the pay of the Junior should have been fixed under F.R. 22-B on promotion from the Automatic Advancement Scales in the feeder category.

- (vii) the stepping up pay is not admissible in cases where the junior is drawing higher pay for any other reason such as sanction of Advance Increment for possession of higher qualification or Family Planning Incentive Increment or reckoning D.A. thereon for fixation of pay in earlier pay revisions, Advance Increments for merit, or on account of longer service in the lower post for working in various units of appointments etc,
- (viii) in all cases affected by this order, the pay of the senior shall be fixed notionally from the date the junior got higher pay than that of the senior in the higher post, with monetary benefit from 01-02-2010, if such anomaly arose in between 01-07-2008 to 31-01-2010. In cases where such anomaly arose after 01-02-2010, the benefit shall be allowed from the date the pay of the Junior was more than that of Senior.

d) Where the Service Rules are relaxed to enable regular promotions, they should be automatically extended to get the benefits under Automatic Advancement Scheme

(e) If service rules are changed imposing additional qualifications for promotion after the entry of the individual into service, thereby depriving him for the benefit of promotion and consequently to the benefits of Special Promotion Post Scale-I / Special Promotion Post Scale-II, he / she shall be given the benefit of the next scale contemplated under the Special Adhoc Promotion Post Scale –I & II.

Information powered by www.apteachers.in

www.apteachers.in